# విష్ణుపురం శరవణన్‌కు 2025 బాలసాహిత్య పురస్కారం



విష్ణుపురం శరవణన్

ఐసిఎఫ్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విష్ణుపురం శరవణన్‌కు 2025 సంవత్సరానికి తమిళంలో బాలసాహిత్య పురస్కారం ప్రకటించారు. బాల సాహిత్యానికి కృషి చేసిన వారికి సాహిత్య అకాడమీ ఈ పురస్కారం అందజేస్తోంది. దేశంలోని 24 గుర్తింపు పొందిన భాషల్లో ప్రచురితమైన ఉత్తమ బాలసాహిత్య రచనలకు ఈ అవార్డు ఇస్తుంటారు. ఆ ప్రకారం, 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న యువ రచయితలకు సాహిత్య అకాడమీ యువ పురస్కార్ అవార్డులను బుధవారం ప్రకటించింది.ఈ క్రమంలో, విష్ణుపురం శరవణన్ రాసిన 'ఒట్రైచ్ సిరగు ఓవియా' నవలకు బాలసాహిత్య పురస్కార్ అవార్డు ప్రకటించారు. అవార్డుతో పాటు రూ.50వేల నగదు బహుమతి ప్రదానం చేయనున్నారు.తమిళంలో బాలల కథలు, నవలు రాస్తున్న విష్ణుపురం శరవణన్ 'కైరు', 'నీల పూ' వంటి పుస్తకాలు రచించారు. అదే విధంగా, మదురైకి చెందిన రచయిత లక్ష్మీహార్‌కు 'కూతు పోన కూడిట్టు' అనే కథా సంకలనానికి సాహిత్య అకాడమీ యువ పురస్కారం ప్రకటించారు.